# ఓ పాపం సుబ్బారావు!




బడిపిల్లలు టిఫిన్ క్యారేజీ బొంతుల్లా ఎగరేసుకుంటూ అందుకోడానికి ఎగురుతూ రోడ్డుమీద వెళ్తున్నారు. ఆకాశంలోని వెన్నెరని మబ్బుల్ని తలదన్నాలన్నట్లు కొంగలు బారులుదీరి మధ్యమధ్య పల్టీలుకొడుతూ పరవశంగా పోతున్నాయి. అందంగా షిఫాన్లలో అపరంజి బొమ్మల్లా అలంకరించుకున్న కాలేజి విద్యార్థినులు ఒయ్యారంగా ఫ్యాన్సీ షాపులముందు జేరాలు చేస్తున్నారు. ఇంకా పత్రికల్లో వచ్చిన కొత్త డిజైనులు మార్కెట్‌లోకి రానందుకు విసుగు, చినకమంచి విసుర్లు వేస్తున్న కుర్రాళ్లగోలకి కొంచెం చిరాకు, వెళ్ళిపోతారేమో వింటర్ సైనుమెంటు లేకుండా అని మరోవేపు దిగులు.

ఆంధ్రదేశంలోని ఓ సుబ్బారావు ఆఫీసునుండి బయటపడి ఎటుచూసినా నిండిపోయిన బజారులోని కలర్‌ను చూస్తూ మెల్లిగా నడుస్తున్నాడు. ఈ సుబ్బారావులు తెల్ల నయాపైస బిళ్లల్లాంటివారు. పెద్ద ప్రయోజనమూ లేదు, జారిపోయినా అంత ఇబ్బందీ లేదు, మహా అవసరం అయితే పడ్డీవారికి ఇవ్వవలసిన చిల్లర దగ్గరా, బ్యాంకుల్లోనూ. సుబ్బారావు పేరున్నవాళ్లెవరూ దేశంలో గొప్పపేరు సంపాదించలేదు. అందుకే సుబ్బారావుకి తనమీద కాదుకాదు తన పేరుమీద దాన్ని పెట్టిన తల్లిదండ్రులమీదా ఎంతగానో కోపం. ఏమీ తోచకపోతే తల్లిదండ్రులు 'సుబ్బారావు' అని పెడతారు, ఏమీ తోచకపోతే ముష్టివాడికో నయాపైస వేసినట్లు.

అందుకే అతను తన ఊహ వచ్చినప్పటి నుండీ అనుకునేవాడు, తను ఏదైన ఘనకార్యంచేసి తన పేరున్న వాళ్లందరికీ గొప్పపేరు ప్రఖ్యాతులు సంపాదించాలని. తనపేరున్న వాళ్లందర్నీ కలిపి ఒక సంఘంలా తయారుచేసి సాంఘికంగా కళారంగంలో, శాస్త్రాల్లో అఖండం అయినవి సాధించాలని. ఎంతోకాలం ఆలోచించి ఆఖరికి ఒకరోజు కొంతమందిదగ్గర బయటపెడితే, నవ్వినవాళ్లు కొందరు, ఏడిపించిన వాళ్లు ఇంకొందరు. కనీసం ఆ పేరున్న పదిమంది అయినా అంత పెద్ద ఆసక్తి కనబరచక పోయేసరికి, తన ప్లాను అన్నీ కాయితాలమీదే నిలిచిపోయాయి. ఇప్పటికీ ఆ దుమ్ముపట్టిన కాయితాలు

పూసుకోవడం, కాస్సేపు వాళ్ళ నాన్ని మెరవడం ఒక అలవాటయి పోయింది. అతని ఖర్మకి తగ్గట్లే భార్యపేరు 'కమల' నాన్సెన్స్! కమలే మిటి? ఎప్పుడో కృష్ణదేవరాయలుకాలంనాటి పేరు. కాస్త ముద్దుగా రాధ అనో గీత అనో అనుపమ, సమత, కవిత — ఇలా ఏదయినా దొరకూడదూ. పెళ్ళిచూపులు దగ్గరే తనకు కమల వద్దంటే కారణం చెప్పమని తల్లి గుచ్చి గుచ్చి అడిగేసరికి తప్పనిసరి అయి చెప్తే అంతా నవ్వారు. 'వెర్రివాయినా పేరుదే ముందిరా? నీచేతిలో పని. నీ పెళ్ళాన్ని ఎలా పిలిస్తే మాత్రం నిన్నుకాదనే దెవరు?'

'అదిగాదు అసలు నాకు ఆ పేరు నచ్చలేదు'

'నీకు వచ్చినట్లుగా మార్చుకో'

'దేశం అంతా 'కమల' అనే తెల్సుగదా!'

'నువ్వు మార్చేశావని దండోరా వెయ్యి అందరూ ఒప్పుకొంటారు.' చటుక్కున తలవంచక తప్పలేదు సుబ్బారావు.

తలుపులు దగ్గరా పెళ్ళిలో అదేతంతు. పోనీలే ఆడదిగదా అని సిగ్గులనీ తనే ముందు చెప్పాడు. అందరూ గొల్లని ఒక్కసారిగా నవ్వారు. తనకి ఏడుపు వచ్చినంత పని అయింది. అయినా ధైర్యంగానే చెప్పాడు తనుపేరు మార్చేశానని.

'ఆ అధికారాలేం లేవు. అయినా అప్పుడే అధికారాలదాకా వచ్చారే. అదేం కుదరదు...' అంది పక్కనుంచి ఓ కొంటె మరదలు.

'మీ ఇష్టం అయిన పేర్లన్నిటికి పలకాల్సిన అవసరం మా కమలకి లేదు. చక్కగా 'కమల' అనండి. ఒప్పుకుంటాం. అప్పటి దాకా లోపలికి పంపేదే లేదు' అందుకుంది మరో వనితాలోకం రెగ్యులర్‌గా చదివే కాలేజీ విద్యార్థిని.

సుబ్బారావుకి బాగానే కోపం వచ్చింది. అలస్యంగా పరీక్షకివెళ్తే తెల్పరర్ పేపరు ఇవ్వను పొమ్మన్న రోజునకంటే ఎక్కువగా వచ్చింది. ఎలాగైనా తన పంతమే నెగ్గించుకోవాలనుకున్నాడు సుబ్బారావు. ఎందుకంటే రేపటినుంచీ మరీ లోకువ కట్టేస్తుంది.

'అదిగాదు సుబ్బారాయుడుగారూ...'

'కాదు సుబ్బారావ్'

'ఏదైతేనేం మొత్తంమీద అర్థం ఒకటేగా'

'సరే నీ యిష్టం'

ఇలా సాగుతున్నది ధోరణి. అవధ్యాంధవులెవరయినా కనిపిస్తారేమోనని చూశాడు. కానీ వెధవలు అందరికి అమ్మాయిలను చూడటమే సరిపోతున్నది. నోరు తెరుచుకొని చూస్తున్నారు. పక్కనే ఉన్న సుబ్బారావు కాలుదొక్కాడు పెళ్ళికొడుకు సుబ్బారావు. అయితే ఈ సుబ్బారావు హార్స్‌పవర్ కొంచం ఎక్కువే. అందుకే వెంటనే సంగతి అర్థం చేసుకొని 'అదేం కుదరదు మావాడు తనయిష్టం వచ్చినట్లు పిలుస్తాడు. భార్య భర్తమాట వినాలి' అనగానే పొడుగాటిజడ ముందు కేసుకొన్న ఒక కోణంగి 'ఆహా! చెలి ఆ రామాయణం ఇలా అందుకో. ఇంత గొప్పసత్యం చెప్పినందుకు పత్కరిద్దాం దాన్ని బహూకరించి' అంది.

పెద్ద ముత్తయిదువులంతా విడ్డూరంగా చూస్తున్నారు, తమ పెళ్ళినాటి తలుపుల దగ్గర అనుభవాలతో బేరీజు వేసుకుంటూ.

'ఏమండోయ్! ఆరోజులు పోయాయి. ఇప్పుడు అందరూ సమానం'

'ఎందులో సినిమాల్లోనా?'

'కాదు జీవితంలోనే. మేమేం తక్కువ కాదు. చంద్రమండలానికి గూడా పోయి వచ్చాం తెలుసా?' అంది ఒక సైన్సు విద్యార్థిని.

'అయితే అవి సినిమా సీట్లలోనూ బస్సుల్లోనూ ఎందుకు పాటించరో?' రెండుజడలు క్షణం తికమక పడ్డాయి. వెంటనే ఓ చారెడుకళ్ళచంచలాక్షి కళ్ళు మెరిశాయి. 'అదంతా మాయిష్టం పైగా మీరు ఊరికే కూర్చోరు...'

'ఓహో! అలాగా, అయితే ఏం చేస్తాం చెప్పండి?'

అమ్మాయిల అల్లరి అక్షణం నిశ్శబ్దం అయింది.

'ఊ! చెప్పండి. ఏం చేస్తాం?'

'ఏంచేస్తారు? వెధవపనులు చేస్తారు. కోతి కొబ్బరికాయ దగ్గర ఎంతసేపు బుద్ధిగా ఉండగలదు?' మళ్ళీ చంచలాక్షే అంది.

'కాబట్టి మీరు మా చేతుల్లో కొబ్బరికాయల్లాంటివారు. ఒప్పుకుంటున్నారుగా? అందుకే చెప్పినమాట వినాలి అనేది' రవి

శాస్త్రీ కాస్త అన్నాడు.

'అదేం కుదరదు' మొండిగా అంది మరో విశాలాక్షి.

'ఇంతలో ఒక ఆమె కల్పించుకొని 'పోనీండి వాయినా, చిన్నపిల్లలతో మీకూ పంతం ఏమిటి?'

'నీకు తెలీదు కమలమ్మా...' పెళ్ళికొడుకు.

'అదుగో పిలిచేశారు, చూశారా?' గవ్వలన్నీ గలగల మన్నాయి.

'నేను మీ కమలను పిలవలేదు, మా అత్తయ్యతో మాట్లాడుతున్నా'

'అది మా కనవసరం. మా కమల పేరు వచ్చింది. అదే మాకు కావల్సింది'

సుబ్బారావు దిక్కుమొహం వేశాడు. మిగిలిన సుబ్బారావు దిగులుగా చూశాడు. రవి అందుకున్నాడు సమర్థిస్తూ 'పోనీ లేరా సుబ్బా, ఏదో ఆడపిల్లలు' మళ్ళీ నవ్వులు, గోల, చప్పట్లు. అవి మళ్ళీ పోయి అలవాటుకొద్దీ సుబ్బా అన్నాడు. సుబ్బారావు మింగేస్తున్నట్లు చూశాడు.

అందరు ఆడపిల్లలూ, ఇంకా ఏడిపించడం బాగుండదని 'దయచేయండి' అన్నట్లు దారి తప్పుకున్నారు.

'మరి మీ అమ్మాయి మా వాడి పేరు చెప్పలేదు'

చంచలాక్షే 'చెప్పవే కమలా సుబ్బారావు అని' వెక్కిరింతగా తక్కువమని రెప్పపాటు ఆలస్యం చెయ్యకుండా 'సుబ్బారావు' అనడం గది మారుమోగడం దూరంగా టేపు రికార్డు 'సుబ్బారాయుడు పెళ్ళి' చూసి వస్తాము రండి' అని వినిపించడమూ జరిగాయి.

తల వంచేసుకొని గబగబా ముందుకు వెళ్ళిపోయాడు సుబ్బారావు అనబడే తెలుగు లెలగుండె.

అర్థగంట తరువాత ఉన్నట్లుండి 'మీ వ్యవహారం నాకేం బాగోలేదు'

'అయ్యో రామా, నేనేం చేశానండీ మధ్య?' వెంటనే అనేసింది కమల తడుముకోకుండా. 'చెయ్యకపోవడం ఏమిటి? అంతా ముందుగా ఏర్పాటు చేసుకొని నీ స్నేహితురాళ్ళందరిచేతా నన్ను గోల చేయించావ్'

'అక్కడ మీ కుర్రాళ్ళేనా తక్కువ తిన్నది. సాధనా అనీ జమునా అనీ అజంతా

## లిటిక్విజ్ నెం. 53 — 18 క్లూలు

1. గర్వం వలెనే ఆశ, అభివృద్ధి/న్యాయ బుద్ధి కి గొప్ప ప్రతిబంధకం. మరి ఈ రెండున్ను నిర్దాక్షిణ్యంగా తొలిగింపబడవలెను.

2. భారతదేశంలో ఇప్పటికిన్ని ధరిత్రి మీద అత్యంత అధిక ప్రాచీన/సంబద్ధ సంయుత గలదు.

3. ప్రమాదంలో మానవ యుక్తి ఉల్లాసం/సాహసం అయి వున్నది.

4. ఉత్పాదన విస్తారమై యున్నప్పుడుమాత్రమే మరియు ఉత్పాదక శక్తులలో నిర్బంధాలు లేనప్పుడే అవమూల్యన / ముద్రాస్ఫీతి దేశానికి సహకరింపగలదు.

5. ఆధునిక మనుష్యుడు దాని సృష్టిలో తన పురఃసర్వం లేనటువంటి విస్తార మరియు చిక్కైన సభ్యతలో వసించుతాడు; అయితే తాను చిన్నవాడు / నిశ్చేష్టితుడు గా భావించుకొన్న చో ఆశ్చర్యం ఏమీ లేదు.

6. సభ్య సమాజానికి ఆదిమముకు తోడుగా సభ్య భావనలు / రివాజులు కావలసియున్నవి.

7. సామాజిక జీవనమందలి సాంస్కృతిక ఆకృతులలో అనుశాసనానికి ఆవశ్యకత లేదు, ఇచట మనం మన క్షమతలను / కల్పనలను ఉపయోగిస్తుంటాము.

8. కళాకారుని అన్వేషణ వైజ్ఞానికుని అన్వేషణకంటె తక్కువ లాభదాయకం / తథ్యపూర్ణం మరియు యత్నభరితమైనది కాదు.

9. గోధుమ అధికంగా పండుట మానవుని యొక్క కంటె ఎక్కువగా ప్రకృతి యొక్క ప్రామాణికం / దక్షత వల్లనే.

10. మనలను మానవులుగా జేయునది పరివర్తన / విచారత గురించి మన క్షమతయే.

11. రాష్ట్ర నిర్మాణ కష్ట సాధ్య కార్యయత్నంలో, ఆర్థిక వికాసం, దేశ భౌతికాభివృద్ధి ఎంత అవసరమో, మౌలిక విచారణ మరియు జాగృత జీవనం / ప్రేమ వల్ల ఉత్పన్నమైన సృజనాత్మక సాహిత్యం అంత ఆగత్యం.

12. ఇదియొక ప్రాచీన యుక్తి; మీ స్వార్థ్య రాజనీతిక ప్రయోజనాలను దాచి యుంచుటకున్ను, మీ లోపయుక్త పాపముల నుండి ధ్యానను మరలించే నిమిత్తమున్ను మీరు పని ఎంత తక్కువగా చేయ నుంకింతురో అంత ఎక్కువగా ప్రతిజ్ఞలు / వాక్కులు ప్రసరింపవలసి యుంటుంది.

13. మౌలిక అనుసంధానాలు విజ్ఞానంలోవలెనే కళలోకూడ అరుదు/లాభదాయకం అయినవి.

14. ధరిత్రిమీద మానవుడుగా అవతరించినందుకు మరి దేనినీ ఆశించక సంసార భోగములకే ఆత్రపడే మానవుని అస్తిత్వం యొక్క అసలైన ఉద్దేశ్యం / గౌరవం అణిగిపోయింది.

15. ప్రపంచంలో ప్రయోజనకరంగా ఏదైన సత్కార్యమును సాధించిన జనులు సర్వదా తిరుగబడువారుగా, క్రియాశీలురుగా వుంటారు.

16. [illegible] మూలమందు క్రాస్, ముక్తి/సహనశీలతా చిహ్నమై యున్నది.

17. మనము ఎంత ఎక్కువ స్వార్థులం/అవిశ్వాసులం గా అయి వుంటామో అంత ఎక్కువగా మానంతట మనకు చెరుపు కలిగించుకొని, నిజంగా మన ఇరుగు పొరుగు వారికి కూడ కలిగించినవారల మవౌతాము.

18. తెరటములు/శబ్దములు(మాటలు)యందు ఇంద్రజాలం మరియు ప్రమాదం రెండున్ను గలవు.

## No. 53: 18 CLUES

(1) Like Pride, Greed is a great obstacle to **Advancement / Judgement**, and both of these must be ruthlessly washed away.

(2) India still has the most **Ancient/ Coherent** civilization on earth.

(3) **Cheer / Courage** is man's salvation in danger.

(4) **Devaluation Inflation** can only help a country when the production is abundant and when there are no restraints on the forces of production.

(5) Modern man lives amid an Immense, complex civilization that he did little to create; it is not surprising if he feels **Diminutive / Passive**.

(6) A civilised society needs civilised **Emotions / Institutions** in addition to the primitive ones.

(7) In the cultural aspects of social life, there is little need for discipline. Here we Exercise our **Faculties / Fancies**.

(8) The exploration of the artist is no less **Fruitful / Touthful** and strenuous than that of the scientist.

(9) Wheat grows more by nature's **Honesty / Ingenuity** than by man's.

(10) What makes us human is our capacity for **Innovation / Reflection**.

(11) In the uphill march of nation—Building, Creative literature, born of creative thinking and enlightned **Living /Love**, is as much needed as the economic development and material uplift of the country.

(12) It is an old tactic: The less you mean to do The more you have to keep **Promising /Talking**, to conceal your selfish political expediencies, and to distract attention from your sins of omission.

(13) Original discoveries are as **Rare / Rewarding** in art as in science

(14) The true **Reason / Record** of man's existence on earth has been over shadowed by his anxiety to obtain from his incarnation nothing but worldly gain.

(15) People who have achieved anything worth achieving in this world have ever been **Rebels / Restless**.

(16) The cross, at the core of its faith, is a symbol of **Salvation/ Suffering**.

(17) The more **Selfish /Suspicious** we are the more evil we do to our selves, and indeed to our neighbours.

(18) There is both magic and menance in **Waves /Words**.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటిక్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

# పాపం సుబ్బారావు

అనీ, చంచలాక్షి అనీ ఎందుకనాలంట నా స్నేహితురాలని. అక్కడికి మీరు పేర్లు పెట్టి పెక్కిరిస్తుంటే మేం పడిఉండాలి గాబోలు'

సుబ్బారావుకి తెలుసు తన స్నేహితులంతా కమల ఫ్రెండ్స్‌ను ఎంతగా ఏడిపించింది. పచ్చచీర కట్టుకొనివచ్చిన అమ్మాయిని చూసి 'అజంతా ఎప్పుడు వెళ్ళాము ?' అని ఒకడంటే 'ఇంతకు మించిన అజంతా ఇంకెక్కడుంద'ని ఇంకొకడు. భోజనాలదగ్గర బంగారంలా మెరిసిపోతూ వచ్చిన పొడుగమ్మాయిని చూసి రవి 'ఏం మామిడిపండురా ? కోనసీమలో గూడా ఇలాంటివి దొరకవు'

'చచ్చువెధవా ! ఎదురుగా ఉన్నదాన్ని అనుభవించక ఎక్కడిదాన్నో ఆలోచిస్తావెందుకు. ఊ ఊ కానీ తొందరగా'

'అబ్బ ! గట్టిగా ఉందిరా, కొరకబడటం లేదు'

పెళ్ళిలో భోజనాల దగ్గర ఈ సంభాషణ అంతా వింటూనే ఉన్నాడు తను. అయినా ఏం మాట్లాడలేదు, ఎందుకంటే ఏదన్నా అంటే గింటే ప్లేట్లు తన మీదకే తిరిగే ప్రయత్నం ప్రబుద్ధులు.

సుబ్బారావు మళ్ళీ మొదలు పెట్టాడు 'వాళ్ళు ఏదో నాలుగు మాటలేగా అంది. దానికి మీరుచేసిన పని ఏమిటి? కిళ్ళీల నిండా ఇసకపోశారు, పులుసునిండా చేదు దోసకాయల ముక్కలు కలిపారు, ఒంకీలకి తగిలించిన షర్ట్ల గుండీలు కోశేశారు. కాఫీలు కషాయం చేశారు—చాలా ఇంకా ఏమన్నా చెప్పాలా ?'

'ఏమో ! అవన్నీ మీకే తెలియాలి'

'తప్పించుకోకు ఇవి అన్నీ నీకు తెలీకుండానే జరిగాయంటావా ?'

'మీ ఫ్రెండ్స్ అంతా మీకు తెలిసే అవి అన్నీ చేసినట్లయితే, ఇవి అలాగే తీసుకోవచ్చు. అయినా మీ వాళ్ళు చేసిన గోలకి సమాధానంగా చేశారు నా ఫ్రెండ్స్. అందుకని వాళ్ళదేమీ తప్పులేదు. కాదు అంటారా, ఇక మీ ఇష్టం. యూ కెవ్ టికిట్ ఆర్ యూ లైక్'

కమల మొదటిసారిగా వేసిన ఇంగ్లీషు మాట. కాదు చెణుకు. అబ్బ ! కమల ఎంత చక్కగా అంది. అయితే రోజా తను కాసేపు ఎదురుగా కుర్చీలో కూర్చో

పెట్టుకొని పక్కవాటాల్లో వాళ్ళకి వినబడేలా కమలతో ఇంగ్లీషు మాట్లాడ వచ్చునన్న మాట. అబ్బ! తను ఎంత అదృష్టవంతుడో! సోడాపుప్పు పోసిన బజ్జీలా క్షణంలో పొంగిపోయాడు. అందుకే అంటారు 'పాపం, పిచ్చాడు!' అని. అందుకే ఆ మాటకే సుబ్బారావుకి కోపం వచ్చేది, కానీ మరేంచేస్తాం.

కాపరానికి వచ్చిన మొదటిరోజునే కాస్త సీరియస్‌గా చెప్పాడు 'కమలా, నీపేరు నాకేం బాగోలేదు'

'దానికి నన్నేం చెయ్యమంటారు?'

'అసలు నీకు ఈపేరు పెట్టిందెవరు? ఎవరు పెట్టమన్నారు ?'

'మీకు సుబ్బారావు అని ఎవరుపెట్టారో, నాకూ వాళ్ళే' ఆడవాళ్ళు బయట మొగుడిపేరు చెప్పడానికి సిగ్గుపడతారే గానీ ఇంట్లోపడరు అని అవేళ బాగా తెలిసింది అతనికి. అయితే బయట నిజంగా సిగ్గా నటనా అని అతనికి ఎంతకాలం నుంచో తీరని సమస్య.

సుబ్బారావుకి సమాధానం చప్పున దొరకలేదు 'అలా ప్రతిదానికీ సమాధానం చెప్తే ఎలా ? నేను ఒకటి అడిగితే ఇంకొకటి చెప్తావెందుకు ?'

'నే చెప్పింది నిజంగాదంటారా ? మీకు మీ నాన్న పెట్టినట్లే నాకూ మానాన్న పెట్టాడు. పోనీ మీకు నచ్చలేదని అప్పుడే చెప్పకపోయారా, మార్చేశేవాళ్ళు' అంది కొంటెగా.

'సరే ఇప్పుడు చెప్తున్నా గా, రేపట్నుంచి మార్చేసుకో'

'ఇరవైఏళ్ళు వచ్చాక ఇంకెలాగండీ ? 'కమలా' అని వినగానే కాళ్ళు అసంకల్పంగా తలుపుతియ్యడానికి వెళ్తాయిగానీ ఇప్పుడు ఇంకోపేరు పెడితే ఎలా ? ఏమయినా నాకు ఈ పేరే బాగుంది ? గట్టిగా వత్తి పలుకుతూ.

'మరి నా సంగతేమిటి? నిన్ను ముద్దుగా 'రాధా' అని పిలవాలని, అలా పిలుస్తూ తలుపు తట్టాలనీ, కాఫీ తెప్పించుకోవాలి అనీ ఎంతకాలంనుంచీ అనుకొంటున్నానో తెలుసా ?'

'ఏమో బాబూ అవన్నీ నాకు తెలీదు' అమాయకంగా.

కమల మెత్తబడింది. ఇంతకన్నా మంచి సమయం దొరక్కపోవచ్చు. అదనులోనే చేనుకి పదును పెట్టాలన్నారు పెద్దలు.

మెల్లగా దగ్గరికి తీసుకుంటూ 'నువ్వొప్పు ఇంక నా ముద్దులు చెల్లించే దెవరు చెప్పు ? నా మాట వినవా ? ఏ పరాయి ఆడదాన్ని పిలిస్తే ఊరుకుంటుందా ?'

'పోనీ పిలవగూడదూ, ఎలా ఉంటుందో చూద్దాం ?' అందులోని ధ్వని అర్థం చేసుకున్న సుబ్బారావు 'ఎలా ఉంటుంది, ఏడిచినట్లు ఉంటుంది'

'మీకు ఆ పేరుమీద అంత మోజు ఉంటే మన పక్కయింటి పాపపేరు రాధే గాబట్టి రోజుకి వందసార్లు పిలుచుకోండి. నేను కాదనను'

'పిలవచ్చు. కానీ అందులో నువ్వు ఉండవే. నీ మధురభావనలు ఇచ్చే ఆనందం దొరకదే. నిన్ను రోజూ వందసార్లు విసుగు పుట్టేట్లు నీ కొంగుపట్టుకొని రాధా రాధా అని పిలుస్తూ గడపాలి అని ఉంది.'

'అంటే ఉద్యోగం మానేస్తారేమిటి ఖర్మ'

'ఏం ? అవసరం అయితే మానేస్తాను. నీకోసం ఏదయినా చేసేస్తాను'

'ఇదంతాగూడా మీ ఫ్రెండ్స్ తర్ఫీదేనా ?' బాగా రిహార్సల్స్ ఇచ్చి పంపిస్తున్నారే'

'ఛా ఛా! మధ్యలో ఆ వెధవల సంగతి ఎత్తకు'

'అసలుగుట్టు బయట పడుతుందనా ?'

'అదికాదు రాధా' కమల లేచింది తను పోతున్నా నన్నట్లు. ఆమెను కూర్చోపెట్టి ఇంకా తన ధోరణిలోనే...'రాధా, నీ భావనలో నీ సాక్షాత్కారంలో నీ మధుర స్మృతులలో ఈ తనువు పల్లవించి కోటి వసంతాలు వెల్లివిరియాలి. రోజూ డాబాకింద నీలిమబ్బు నీడలలోనుంచి వచ్చే వెన్నెల మెరుపులో నీ సౌందర్య స్వప్నాలు సాక్షాత్కరించుకోవాలి. ఎవరూ లేని నడిరేయిన యమునాతీరాన నిశ్శబ్ద నిశీధిలో తన కదలికే ప్రశాంతతకు భంగం అయ్యేట్లు రాధ కృష్ణుడికోసం చూసి చూసి...'

'అలా నేను మీకోసం రోజూ చూస్తుండాలంటారా ?'

'నాన్సెన్స్! నీతో అసలు రమణీయ భావనలే లేవేమిటి ?' కోపంగా.

'నాకురావు బాబూ అవి అన్నీ. ఇంట్లో అమ్మ వంట నేర్పింది. బళ్ళో మాస్టర్స్ పాఠాలు నేర్పారు'

'కాదు! అందరూ కలిసి నిన్నో మొద్దుని చేశారు నా పాలిట పడేశారు'

'ఏమండీ, మీరు కవిత్వం రాస్తారా?'

'లేదు! రేపట్నుంచీ మాత్రం 'నీలాంటి భార్యను ఇచ్చావేమిటిరా భగవంతుడా' అని ఏడుస్తా'

'అవేం మాటలండీ, ఇప్పుడు నేనేం చేశానని' ముద్దు ముద్దుగా. మైనంలాగా కరిగిపోయాడు సుబ్బారావు

'కాస్త పేరు మార్చుకోమంటే ఇంత రభస చేస్తున్నావే, ఇంక నీతో నేనెలా వేగగలను ? శంకరగిరిమాన్యాలు పట్టిపోవల్సిందే అంతానాఖర్మలే, వెళ్ళిపడుకో'

కమలకి నిజంగా కష్టం వేసింది, భర్త మనసు నొచ్చుకున్నందుకు. అయినా ఆడది క్షణంలో మరిపించగలదు. అందుకే అన్నిటికీ సమర్థురాలు అన్నారు. 'అన్నిటికీ' అంటే అసలైన అర్థం ఏడిపించడానికీ—నవ్వించడానికీ అని. అంతేగానీ బరువు లెత్తడానికీ కొండ లార్పడానికీ అనిగాదు.

'మాడండి. ఎందుకప్పుడే కోపం. మీకు అలా మాటమాటకీ కోపంవస్తే నే నూరుకోను' ముద్దుగా గడ్డం నిమురుతూ. సుబ్బారావు ప్రబంధ నాయకుడే అయిపోయాడు. సమాధానం చెప్తే, ఆపేస్తుందని బలవంతంగా మౌనం వహించాడు.

'నామీద కోపం వచ్చింది గదూ! ఇదుగో నావేపు చూసి చెప్పండి' సుబ్బారావు కదిలాడు. 'అబ్బ ఉండండి, మరీ చిన్న పిల్లలయిపోతే ఎలా ?'

'ఇంక ఈ చిన్నపిల్లాడి అల్లరి పడలేననే మా అమ్మ నీ కిచ్చేసింది'

హాయిగా కమల ఒళ్ళో తలపెట్టుకుని భుజాలమీద చేతులువేస్తూ 'నువ్వు నిజంగా అందమైనదానివి రాధా!'

'మీకుమాత్రం ఏం తక్కువ'

'అదేమో నీకే తెలియాలి' అంటూ మీదకి లాక్కున్నాడు.

* *

మొత్తంమీద నాలుగు నెలలకి సాధించ గలిగాడు సుబ్బారావు. కమల ఏ మూడ్స్‌లో ఉందో ఓ శుభ ముహూర్తాన ఒప్పుకోవడం ఆ మర్నాటి ఉదయంనుండీ ఆ పేరుతో పిలవడం అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి. అయితే ఆ ముచ్చట అట్టే కాలం నిలవలేదు;

'దైవంబు వేరొండు విధంబుగ దలువ వరుడేమి సేయుగల...'దన్న సత్యం బుజా వయింది సుబ్బారావు విషయంలో.

కమల రాధగా మారిన పదిరోజుల్లో పక్కవాటలోని వారు వెళ్ళిపోవడం, ఆ తరువాత మరో రెండురోజులకి ఎప్పుడూ తలలో గులాబిపువ్వు ఒకటి పెట్టుకొనే ఒక అమ్మాయి ఖరగ్మగలి రాధ అనే పేరుతోనే రావడం జరిగిపోయాయి. సరిగ్గా తను ఆఫీసుకి బయలుదేరే సమయంలోనే ఝుమ్మని తయారయి ఘుమ ఘుమ లాడుతూ తయారయేది కాలేజీకి రాధ.

మూడురోజులకల్లా ఇద్దరూ అక్కచెల్లెళ్ళ వరసన పడటం, మధ్యలో తను కొత్తగా బావ అవడం జరిగాయి. జూనియర్ రాధకి మొదట్లో తికమక పడింది కమల నామద్వయానికి. బావగారిమోజు తెలుసుకొని విరగబడి నవ్వుతుండటం అప్పుడే సుబ్బారావు లోపలికి రావడం జరిగాయి.

'ఏమిటి రాధా అలా నవ్వుతున్నావ్' ఇద్దరూ క్వశ్చన్‌మార్కు ముఖం పెట్టారు. సంగతి అర్థంచేసుకొని 'విన్నే జూనియర్ రాధా!'

'నేనేం జూనియర్ రాధనుగాను ఉత్తి రాధను మాత్రమే'

'ఎలాగయితేనేం పోయిందితే'

'అందుకే మా అక్కయ్యను మామూలు పేరుతోనే పిలవండి'

పజషన్‌గా తీసుకోవాలో అర్థరుగా భావించాలో అర్థంగాలేదు: 'అటేం కుదరదు అంతగా అయితే నీపేరే మార్చుకో'

'మీకోసం నేనెందుకు మార్చుకోవాలి. పైగా యూనివర్సిటీవాళ్ళు ఒప్పుకోరు.'

'రేపు రాబోయే ఆయనగూడా' కమల.

'అబ్బో! భలే తెలివిగలవాళ్ళనే మీ మగాళ్ళంతా' వెక్కిరిస్తూ లోపలికి వెళ్ళిపోయింది జూనియర్ రాధ.

'రాధ, తన పేరుపెట్టి నన్ను పిలవడానికి వీల్లేదని గొడవ చేస్తున్నాదండీ.'

'అలాగా!'

'కమల అనే పేరే నాకు బాగుంటుందట.'

'అయితే ఇప్పుడేం చెయ్యమంటావ్ ?'

'కమలా, అని పిలవమంటా.'

'అదేం వీల్లేదు.'

'సరే కానిండి, నాకెందుకొచ్చిన గొడవ!

ఆ గొడవ అంతతో ఆగలేదు. పది



రోజులు తర్వాత ఒకనాడు సాయంత్రం కూరలు కొనడానికి బజారు వెళ్ళింది కమల, రాధను ఇంటికి కావలా పెట్టి. ముందుగదిలో వీధివైపుకి వీపు పెట్టి పడక్కుర్చీలో పడుకొని సీరియస్‌గా నీవల్ చదువుకుంటున్నది రాధ. ఆదరా బాదరాగా లోపలికి వచ్చిన సుబ్బారావు బూట్సు విప్పుకొంటూ 'రాధ ఇవాళ అబ్బిగాడు ఆఫీసుకు వచ్చాడే. వెధవ వస్తూనే 'సుబ్బా!' అని కేకేసేసరికి అందరూ గొల్లున నవ్వేశారు. ఈడియట్ పదిమందిలో ఎలా పిలవాలో తెలీదు.

మన పెళ్ళిలో మీ ఫ్రెండ్స్ అంతా ఎలా గోల చేసిందీ కాంటీన్‌లో చెప్పడం నవ్వడం. పైగా నువ్వొక పెద్ద అందగత్తెవట. డామిట్! నన్ను తలదన్నే అమ్మాయి ఒకర్తె...'

ఇంకా ఏం చెప్తాడో విందామని బలవంతంగా కదలకుండా ఊపిరి బిగపట్టి వింటున్నది చిలిపి రాధ.

'... వచ్చిందని చెప్పాలే. రాధ కాలేజీకి వెళ్ళాలంటే బజారుకే ఒక పెద్ద గ్లామరనుకో. సరి 1.30కి ఎండలో ఇంటికి వస్తున్నప్పుడు చూడాలి' కమలను ఉడికిస్తున్నానని తెలుసు సుబ్బారావుకి. మాట్లాడక పోయేసరికి ఇంకా ఏడిపించాలని 'రాధ మన ఇంటికి వస్తేనే నందడి. లేకపోతే లేదు. పెళ్ళి చేసుకోకుండా ఇంక కొలుగేన్న ఆగినా బాగుండేది.'

'ఏం చేసివాడు?'

గతుక్కుమన్నాడు సుబ్బారావు. లాటరీలో గెలుస్తున్న స్కూటర్ ఆఖరి క్షణంలో తనదికాదు అని చెప్పినట్లయింది.

'నన్ను చేసుకొనే వాళ్ళా?'

ఏం చెప్పడానికి వీల్లేని అయోమయంలో పడ్డాడు పాపం, సుబ్బారావు. 'ఉండండి. అక్కయ్య రాగానే చెప్తా'

'అదిగాదు రాధా, కమల ఎక్కడికి వెళ్ళింది?'

'బజారుకి వెళ్ళింది'

'చంపేశావు పో. సరేగానీ ఈ మాట ఎక్కడా అనొద్దు. అసలే ఏడుస్తుంది అది'

'అలాగా పాపం!'

'ఎంత చెడ్డా మా రాధ గూడా ఆడది గదా! అసూయ ఎక్కడికి పోతుంది?'

'మధ్యాహ్నం ఒంటిగంటకు రోజూ

# పాపం సుబ్బారావు

నన్ను చూస్తుంటారన్నమాట'

'అబ్బే నేనన్నానా?'

'ఇప్పుడేగా బావగారూ చెప్పింది'

'అది నేను చెప్పిన మాటలు కాదు రాధా, ఎవరో అంటుంటే విన్నమాట'

'అంటే నా గురించి అనుకొనే వాళ్ళందరి దగ్గరా చేరడం తప్ప మీకు ఇంకో పని లేదన్నమాట'

'.........'

'ఉండండి మీరు అన్నవన్నీ...అమ్మో అమ్మో!' వెక్కిరింతగా 'మా ఆయన నోట్లో నాలిక లేని వారమ్మా, బెల్లం ముక్క కొరకడం గూడా రాదు' అంటుందే అక్క, రానీ దాని సంగతి చెప్తా'

'రాధా, రాధా ప్లీజ్'

'.........'

'ఇంకెప్పుడు అనను గా. నిజం నా మాట నమ్ము'

'మీమాటా? అందులో మీ లాంటి మొగాళ్ళమాటా?' కళ్ళు పెద్దవి చేస్తూ. 'పోనీ ఈ ఒక్కసారి శాంపిల్ చూడరాదా?'

'దేనికి? ఇలాంటి మాటలు మాట్లాడటానికా?'

'ఆహా!'

'ఇంకా రెండు జడల పక్కింటి అమ్మాయి మీద కవిత్వం రాయడానికా? ఇందుకేనన్నమాట మా ఇద్దరికీ ఒకే పేరు పెట్టి అక్కను కాదని నన్నూ, నన్ను కాదని అక్కని ఏడిపిస్తూ మీ ఇష్టం వచ్చినట్లు ఇద్దర్నీ ఏడిపించడానికే నన్నమాట. అమ్మా! మీరెంతో అమాయకులనుకున్నా బావగారూ...'

సుబ్బారావుకి ఇంక నిజంగా కోపం వచ్చింది. ఎండా కాలంలో తిరక్కుండా ఆగిన పంకామీద వచ్చినంత వచ్చింది. ఎందుకని తనని మాట్లాడితే అమాయకుడు, పసిపిల్లడు అంటుంది. తనకేం తెలీదని. దేశంలో ముఖ్యం అయిన విషయాల్లో తనకి ఏం తెలీదు. ఇదంతా ఆ కమల చేసినపని. తన గొప్పదనం చెప్పుకోడానికి కమల తనను ఒక సుబ్బారాయుడిగా అభివర్ణించి ఉంటుంది. ఎలాగయినా రాధకు తన గొప్పదనం తెలియజెయ్యాలి. తను అందరూ అనుకొనే సుబ్బారావులాంటి వాడుగాడు అని నిరూపించాలి. దేనికయినా సమయం రావాలి.

'మీ ఫ్రెండ్స్ దగ్గరగూడా నన్ను వర్ణిస్తుంటారా?' విసుగ్గా 'అంటే నన్నా కింకేపని లేదనుకున్నావా?'

'అయితే కమలదగ్గరమాత్రం ఎందుకు నాసంగతి చెప్పాలి? నాగురించి మాట్లాడే అధికారం మీ కెవరు ఇచ్చారు?' గంభీరాన్ని నటిస్తూ. సుబ్బారావు గుండె వేగం ఎక్కువయింది. ఎందుకొచ్చిన గొడవరా భగవంతుడా? కొంపదీసి ఇంతలో కమల గానీ వచ్చిందో మరీ గొడవ, ఎలా రాధను సమాధాన పరచడం?

'మిమ్మల్నే అడుగుతున్నది!'

'అడుగుతున్నావనుకో...చెప్తే ఇబ్బంది పడ్తావ్' కొంటెగా.

'చెప్పండి. ఫర్వాలేదు'

'ఆరెండు కళ్ళు!'

'ఆ! అంది హటాత్తుగా. ముఖంలోని రక్తమంతా చెక్కిళ్ళలో చేరి చక్కిలిగిలి పెట్టింది.

'అదుగో అక్కయ్య వస్తున్నాది మీవని చెప్తా మండండి'

దూరంగా వీధిలో కనబడ్డ కమలను చూడగానే 'ఆపద్బాంధవా అనాధ రక్షకా నీవేదిక్కు. ఈగండం గడిచిందంటే రాధతో, కాదు కాదు కమలతో నీ కొండకువచ్చి మొక్కు తీర్చుకుంటా' అనుకున్నాడు.

* * *

రెండునెలలు గడిచిపోయాయి

స్పోర్ట్సు కాలం, వారపత్రికల్లో రచయితల పేర్లు, అఫిషియల్ పోస్టింగ్స్ అన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తాడు. పై పదవుల్లోకి వెళ్తున్నవాళ్ళకి ఎంతకష్టపడి అయినా ఎడిషన్ సంపాదించి ముందంజ వెయ్యమని భారతావనిలో 'సుబ్బారావు' పేరు శాశ్వితం చెయ్యమని ఉచితంగా అమూల్య సలహా ఇస్తుంటాడు. అయితే అవి వచ్చేది ఒక సాధారణ యు. డి. సి. దగ్గరనుండీ గాబట్టి అంతగా ప్రాముఖ్యత లభించలేదు. ఓ సుబ్బారావు రాసిన నవల ఒకటి ఓ శుభముహూర్తాన అతని చేతుల్లో పడటమూ దాన్ని వదలకుండా మూడు పొద్దులు నాలుగు రాత్రులు కూర్చుని చదవడమూ జరిగాయి.

వారం రోజులు తిరగకుండానే అభినందన పరంపర పంపుతూ స్వయంగా రెండు రోజులు తర్వాత కలిశాడు. ఆ రచయిత అయితే అర్ధగంటసేపు ఎంతయినా అవసం పడ్డాడు. తన నవల అంత గొప్పదా అని శంక కలిగింది. కారణం పత్రికలలో 'స్వీకరణ' కన్నా స్థానం లభించలేదు.

'ఈసారి ఇంతకన్నా గొప్ప పుస్తకం రాయండి. చందాలు వసూలుచేసి బ్రహ్మాండం అయిన పబ్లిసిటీతో రిలీజ్ చేయిద్దాం. నా ఉద్దేశ్యం మీరచనలు అన్నీ ఇంగ్లీషులో తర్జుమా అవాలి. ఫారిన్ కంట్రీస్ అన్నీ మీకు జోహారు పెట్టాలి. మీ కలంనుండీ నోబుల్ బహుమతికి పనికివచ్చే పుస్తకం రావాలి. అప్పటివరకా విశ్రమించవద్దు' భుజం తట్టి వెళ్లిపోయాడు మన సుబ్బారావు. ఆ తరువాత రచయిత సుబ్బారావుకి వారంరోజులు పట్టింది ఈ జ్వరంనుండీ కోలుకోనడానికి.

సుబ్బారావు పనులన్నీ ఇలాగే ఉంటాయి. ఒకసారి వాళ్ల ఊళ్లో నాటక పోటీలు జరుగుతుంటే 'సుబ్బారావు' అనే నటుడికి ఎలాగయినా బహుమతి వచ్చేట్లు చూడమని జడ్జీలలోని ఒక సుబ్బారావుని అడిగితే ఆయన ముక్క చీవాట్లు పెట్టి పంపాడు. అప్పుడు అర్థం అయింది ఐక్యత అనేది ఆంధ్ర దేశంలో ఎంత అబద్ధమో. ఆ మర్నాడే 'ఆంధ్రులు—'ఐక్యత' అని పెద్ద వ్యాసం రాసి పంపాడు. అయితే ఆ పత్రికాధిపతి ఎవరో ప్రచురించను గూడా లేదు. అదే ఆంధ్రుల ఐక్యతారాహిత్యానికి ఒక పెద్ద నిదర్శనం అని కనిపించని' వాళ్లందరికీ చెప్పాడు. దానికీ ఎవరి దగ్గర నుండి సరి అయిన రెస్పాన్స్ రాకపోయే సరికి నాలుగురోజులు మహా విసుక్కొన్నాడు తన మీద తనే. ఎలా ఈ జాతి బాగుపడుతుందా అని ఒక పెద్ద సమస్య.

మర్నాడు తెల్లారి ఇంకా ఏడు కాలేదు' రాధ అప్పుడే పరుగెత్తు కొచ్చింది పేపరు తీసుకొని 'బావగారూ చూశారా, ఎవరో సుబ్బారావనే ఆయన నిన్న రైలు క్రింద పడి చచ్చిపోయాడట' తనకి ఎందుకు చెప్పిందీ తెలుసు. అందుకే గంభీరంగా 'మన ప్రభుత్వం రైళ్ళు అంత చక్కగా నడుపుతున్నాది. ఏం చేస్తాం!' అని టవల్ భుజాన వేసుకొని వెళ్ళాడు. అతని బాధ ప్రభుత్వం సరిగ్గా రైళ్ళు నడపనందుకు కాదు. అయితే ఎందుకు? అంతమాత్రం అర్థం చేసుకోగల తెలివిగలది రాధ.

ఈ వార్త అతన్ని బాగా క్రుంగ దీసింది. పదిహేను ఇరవై రోజులు దాకా మనస్థిమితం లేదు. వేధవలు ప్రతివాడూ తనని పిలిచి చెప్పడమే: తనే పోయినట్లు. శలవు పెట్టి నాలుగురోజులు అరుణాచలం వెళ్లి వచ్చాడు. వస్తూ వస్తూ సుబ్బారావుగారి 'ఎంకిపాటలు' తెచ్చాడు. అతని స్థితికి జాలీ, నవ్వూ రాధకీ కమలకీ. మధ్యలో మీదేంపోయిందండీ అనబోతే కమల మీద కస్సుమన్నాడు. మౌనమే అన్నింటి కన్నా మంచి మందను కొంది ఆ తెలివిగల ఇల్లాలు.

ఓ శుభ ముహూర్తాన సుబ్బారావుకి పుత్రుడుదయించాడు. పేరు దగ్గర కావలసినంత రభస జరిగింది.

'పోనీ సుబ్బారావు అని పెట్టండి బావగారూ'

'ఏం? దానికొచ్చిన లోటేమిటి? ఖచ్చితంగా అదే పెడతా'

'దాన్ని ఎవరూ ఆపలేరు'

పేరు పెడితే పెట్టారు, దాని ప్రభావం మాత్రం పడనివ్వకండి. మేమంతా వాడు డాక్టర్ అవుతాడనుకొంటున్నాం. కానీ మీరు మాత్రం సుబ్బారావు అనే పేరు పెట్టారో, గోవిందా'

'చూస్తాను. వెధవ డాక్టరేమిటి? కలెక్టరవుతాడు'

'అనే మీ అమ్మగారూ అనుకున్నారట మీ విషయంలో. కానీ మీరు కలక్టరాఫీసులో గుమాస్తా అయ్యారు. ఏంచేస్తాం' పెద్ద సానుభూతితో. సుబ్బారావు ఆఖరికి బ్రహ్మప్రళయం మీద తనమాట దక్కించుకొన్నాడు. పేరు అయితే తనదే పెట్టాడుగానీ ఆపేరుతో పిలవడం తనకే ఏదోగా అనిపించింది. పైగా రాధతో ఇంకా ఇబ్బంది అయింది. ఆ చిన్నవాడి మీద పెట్టి చెణుకులు విసరడం మరీ ఎక్కువయింది. క్వినైన్‌మాత్రలా మింగుతున్నాడు అతను.


మీ అందమైన శిరోజములకు పోషణ
మరియు పుష్టి అవసరము
బెంగాల్ కెమికల్స

కాంతర్ డైన్
హేర్ ఆయిల్
నిడుపాటి నిగనిగలాడే,
మృదువైన కేశములు
పెరుగుటకు సహాయపడును.
ముత్తికి చేరనీయదు.
రాలిపోవడం నిల్పును.
బెంగాల్
కెమికల్
కలకత్తా * బొంబాయి
కాన్పూరు * ఢిల్లీ

# పాపం సుబ్బారావు

ఆవేళ ఆదివారం. చిన్నాడు పెరట్లో ఆడుకుంటున్నాడు, కమల ఎంత చెప్పినా వినకుండా. దూరంగా తను వింటున్నాననే "పోవేలే అక్కా. పెద్దయ్యాక రెవిన్యూ ఆఫీసులో ఉద్యోగం చెయ్యలేమా. నువ్వు ఏదో పెద్ద కలక్టరుచెయ్యాలి అని బొమ్మలు, కాళ్ళు ఆడుకోడానికి కొంటావు, చెప్తున్నా వినకుండా' ఆగి ఏరా చిన్నా నువ్వుగూడా రెవిన్యూ ఆఫీసులో పని చేస్తావా బడిపంతులవుతావురా ?' సుబ్బారావులు ఎక్కువమంది బడిపంతుళ్ళే అని రాధ విశ్వాసం.

ఇంకో నెలరోజులలో నాటకపోటీలు ఉన్నాయనితెలిసి రంగంలోకి దిగాడు సుబ్బారావు. సుబ్బారావుఅని పేరున్న వాళ్ళందర్నీ ఓ ఇరవైమంది దాకా పోగుచేసి, పాపం వాళ్ళకేం తెలీదని గోలపెడ్తున్నా వినకుండా విర్యహణ, దర్శకత్వం, మేకప్ ఇత్యాదివగైరా వగైరాలలో పేర్లు ఇరికించి రిహార్సల్స్ బిగిన్‌చేశాడు. ఇంటి పేర్లు తప్ప అందరూ సుబ్బారావులే. అదే ఒక స్పెషల్ ఎట్రాక్షన్. జడ్జీలూ, ప్రేక్షకులూ ఎవరు ఎవరో తెలీక తన్నుకోవాలి. రచన దగ్గరనుంచీ తాడులాగే వాడిదాకా అందర్నీ జాగ్రత్తగా కుదుర్చుకొని రాత్రింబవళ్ళు కృషి చేశాడు. వెధవ గొడవ, మంచి ఎఫెక్ట్సు ఎలా తేవాలో పూర్తిగా తెలీక, ఎవర్నయినా అడగడానికి నామోషీ: ఆ ఐడియా దొంగిలిస్తాడేమో, రెండురోజులు తీసుకొద్దామని ఎంతో ప్రయాస పడ్డాడుగానీ శుభాకాంక్షలుతప్ప దొరకలేదట. అవే శ్రీరామరక్ష అనిపించింది. అన్నింటిలోనూ దాదాపు కృతకృత్యుడయ్యాడుగానీ 'హీరోయిన్' మాత్రం ఆ నాలుగక్షరాలలో దొరకలేదు. ఆఖరికి తొలిఅక్షరం 'సు'తో పేరున్న ఒక ఆమెతో తృప్తిపడవలసి వచ్చింది. ఇతని హడావిడీ, గందరగోళం, కంగారు కొందరికి నవ్వునీ తమాషాను కలిగించాయి. మొత్తంమీద ఈ తమాషా నాటకం ఎలా ఉంటుందో చూడాలని వచ్చారు చాలామంది. తన తమ్ముడికి ఒడుగు అని ఎంత చెప్పినా వినకుండా వెళ్ళిపోయింది కమల.

'సరదా సుబ్బారావు...' నాటకంబాగానే విజయవంతం అయింది. తను చూసిన సినిమాలు, నాటకాలమీద తను చేసిన స్టడీ అంతా ధారపోశాడు. ఈ యత్నంలో విజయం లభించకపోతే తన గతి అందరిలో వర్ణనాతీతం అని.

ఇండియా ఆటంబాంబు పేల్చినట్లుగా జనం అరిచేశారు సుబ్బారావుకి ఉత్తమ నటుడు బహుమతి ఇచ్చేసరికి. జానపద చిత్రాల్లో కాంతారావు రాజసభ నంతా ఒక్కసారి చూసేటట్లు చూశాడు. ప్రైజ్ తీసుకొని వెళ్తాడనుకున్నవాడల్లా మైకును దగ్గరకు లాగి 'ఈ నాటకం విజయానికి అనేకమంది సుబ్బారావుల ఆదరణ, శ్రమ కారణం. కాబట్టి ఈ బహుమతి నామమాత్రంగా నాకు ఒక్కడికే ఇచ్చినా దీన్ని తయారుచేయడానికి ఉపయోగించిన ప్రతి అణువులోనూ వారంతా ఉన్నారు. వారందరికీ జోహార్' మహా గంభీరంగా స్టేజి దిగాడు. కొంటె గుంపులోనుంచి ఒకడు 'సుబ్బారావుకి' అనగానే పక్కనున్న పదిమందీ 'జై' అనీ ఇంకోవేపునుండీ 'గోవిందా గోవిందా' అనడమూ, ఆడిటోరియం మారుమోగిపోడమూ జరిగాయి.

సభ గూడా ముగిసింది. ఎవరి హడావిడిలో వాళ్ళున్నారు. సుబ్బారావు పక్కకి తిరగ్గానే తెల్లటి చీరలో మల్లెపూల మధురిలాగా రాధ నిలబడి ఉంది. జనం అంతా చూస్తున్నారు. ఆ ఎట్రాక్షన్ ఆమెవలన వచ్చిందని సుబ్బారావుకి బాధ. లేకపోతే ఎంతో ఆనందించేవాడు. ఎంతోమంది తెలిసినవాళ్ళూ తెలీనివాళ్ళూ అభినందించిపోతున్నారు.

రాధకు కొంచెం ఈర్ష్య కలిగింది, ఇహ ఈ వెర్రిబాగుల సుబ్బారావు మళ్ళీ పదిహేనురోజులుదాకా మామూలు మనిషి కాడు అని. అతని మనసు గుడ్ కండక్టర్ లాంటిది. తొందరగా హీటెక్కిపోతుంది. ప్రతి చిన్న విషయమూ బలంగా తీసుకుని ఫీల్ అవుతాడు సుబ్బారావు. కాస్తంతదానికే బెంబేలు పడిపోతాడు. జన్మతః మగవాడే అయినా, మానసికంగా ఆడదానికన్నా కనాకష్టం. అయితే అందులో ఒక ఆనందం ఉంది. అందుకే ఆమె ఎప్పుడూ ఎగతాళి చెయ్యడం. ఒక్కొక్కసారి తను అడిగే దానికి సమాధానం దొరక్క అతను తిప్పలు పడ్తుంటే అప్పుడు ఆ ముఖం రాధకి వింతయినా ముద్దు వస్తుంది. సుబ్బారావు చిన్నపిల్లాడయినా కాదు, ఒళ్ళో పెట్టుకొని ఆడించేది.

'నే వెళ్తున్నా బాబూ, నాకు ఆకలేస్తున్నాది' విసుగ్గా అంది రాధ.

'వచ్చేస్తున్నా, వన్ మినిట్, జడ్జీని నొక్కసారి కలిసి వస్తా. రిక్షాలో కూర్చో. నేను సైకిల్ తీసుకువస్తా'

'ఆలస్యం అయిందో—'

'ఇంటిదగ్గర మాట్లాడతానని తెలుసుగా పద'

పదినిమిషాలకిగానీ సుబ్బారావు బయటపడలేకపోయాడు.

'ఏమయింది, అలా ఉన్నారు'

'నా సైకిల్ ఎవరో వేసుకెళ్ళారు. నువ్వు పద. నేను నడిచివస్తా'

'డబ్బులేల్లినా, పాపం'

'ఛ! అదేంకాదు'

'మరింకేమిటి ? ఎక్కండి ఆడవకుండా. ఆకలి మండిపోతున్నాది. ఊ! మిమ్మల్నే, ఎంతసేపు ఈ రోడ్డుమీద రామాయణం ?'

సుబ్బారావు అవస్థ అవస్థలా లేదు. మునిసిపాలిటివాళ్ళ 'ధర్మమా' అని వార్తాపత్రికలలో తను చదివిన సన్నివేశాలన్నీ గుర్తు వస్తున్నాయి.

'ఏమిటి ఆలోచిస్తున్నారు ?'

'ఏం లేదు'

'మీ హీరోయిన్ సురేఖగురించా ?'

'ఛ ! అదేంగాదు'

'లేకపోతే సినిమాల్లో ఛాన్సుగురించా?'

'అబ్బ ! నీకు అంతా ఎగతాళే. మన మొహానికి అంత గీతగూడానా ?'

'మీకేంలెండి. ఇన్నాళ్ళూ ఏమో అనుకొన్నా.' గర్వంగా గాలిపీల్చాడు సుబ్బారావు 'అయితే ఇప్పుడేం అనుకుంటున్నావ్?'

'చెప్పమన్నారా ?'

బండి రివ్వున తిరిగింది సైడ్. రాధ గాజులు తాకిడికి అతనినరాలు జివ్వుమన్నాయి. మరీ పూలచెండును సింపుల్‌గా స్వైరవిహారానికి వదిలేసిందేమో కొత్త ఫ్యాషన్ మూలంగా, సుబ్బారావు భుజంమీద పడుతున్నది. ట్యూబ్‌లైటు వెలుతురులో రాధ ముఖం విప్పిన పట్టుపైరలాగా మెరుస్తున్నది. సుబ్బారావుకి ఇలా పరాయి ఆడవాళ్ళతో రాత్రిళ్ళు ఇరుకు రిక్షాలో

# పాపం సుబ్బారావు

కూర్చోడం తొలిసారి. పెళ్ళయిన మొదట్లో మోజుకొద్దీ నాలుగుసార్లు కమలతో తిరిగాడు గానీ రిక్షాఖర్చులు భరించలేక స్వస్తి చెప్పాడు. పైగా రిక్షాల్లోనాళ్ళమీదే కళ్ళు కొందరికి.

'ఎందుకంత ఇరుగ్గా కూర్చుంటారు. ఫ్రీగా కూర్చోండి.'

'అబ్బే! సరిపోయింది'

'పర్వాలేదు. మొగాళ్ళు సిగ్గును అర్థంగా అభ్యసిస్తున్నారు.'

ఇంటికెళ్ళి గుడ్డలు మార్చుకొని సుబ్బారావు పడక్కుర్చీలో వాలాడు. రాధ అప్పుడే భోజనం చేసి వచ్చేసి అలా తదేకంగా అతన్నిచూస్తూ నిలబడ్డది. ఎంత సేపటికీ తనను గుర్తించే స్థితిలో రాక పోయేసరికి తనే చిన్నగా దగ్గింది.

'భోజనం అయిందా రాధా!'

'ఆ! అందరూ పడుకున్నారుగూడా'

'మరి నువ్వు పడుకోలేదెందుకు?'

'తమరు?'

'చూస్తున్నావుగా?'

'అదిగాదు. భోజనం సంగతి అడిగేది'

'ఆకల్లేదు'

'కారణం చెప్పేదా?'

'చెప్పుకో చూద్దాం' భయంగానే అన్నాడు, మళ్ళీ ఏ బాణం విసురుతుందో నని.

'కమల గుర్తు వచ్చి ఉంటుంది'

'కాదు'

'ఈ మొగాళ్ళకి తమను నమ్ముకున్న ఆడవాళ్ళెందుకు గుర్తుంటారు' అందులో శ్లేషో, వ్యంగ్యమో, సాధారణ సత్యమో (జనరలైజేషనో) ఏదో అర్థంగాక భోజనం ముందు కూర్చున్నాడు. భోజనాల దగ్గర అంతా నాటకం విషయమే దొర్లింది. తను ఎంత కష్టపడ్డాడో చెప్పుకు పోతున్నాడు.

పక్క అంతా శెడీచేసి రాధ వెళ్ళ బోయింది.

'రాధా!' వెనక్కి పిలిచాడు.

'ఒక్కమాట అడుగుతా. నిజం చెప్తావా?' రాధ ఒణికింది. కళ్ళల్లో ఆందోళన ఏగో తియ్యని భావన మెరుపులా మెరిసి ఆగినట్లయింది. ఏం అడుగుతాడో నని పాదం ముందుకు వెయ్యలేక పోయింది.

'ఏం రాధా చెప్తావా?'

'.........'

'నాటకంలో నా పాత్ర ఎలా ఉంది!' రాధ ముఖంలో రంగులు తిరిగాయి. వాలిపోయింది. ఏదో వెలితి, తికమక. అదేనా ఆమె ఆశించిన ప్రశ్న!

'ఏం రాధా మాట్లాడవేం?' రాధ దగ్గరికి వచ్చింది. మంచం మీద పడుకున్న అతని పక్కన మెల్లిగా కూర్చొని మీదకి కొంచెం వంగి 'అదేనా మీరు అడగదల్చుకుంది?' రాధను అంత దగ్గరలో చూసి అతనిలో నరాలు వశం తప్పాయి. 'మిమ్మల్నే అడిగేది' మృదువుగా షర్టు బటన్ తిప్పుతూ.

'అదే రాధా నేను అడిగేది......!'

'అయితే వెళ్తున్నా' అని లేవబోగానే చప్పున చెయ్యిపట్టుకోగానే గుర్రపు తోకలాంటి బెత్తెడు పమిటా జారి అతని గుండెల మీద పడటమూ, ఆమె అప్రతిభురాలయి సర్దుకోబోవడమూ జరిగాయి.

'కాదు, నాకు సమాధానం చెప్పేదాకా కదలనివ్వను.'

'మీ నటనకి నా మాటలు చాలవు. కాదు, మనస్ఫూర్తిగా చెప్తున్నా...'

రాధా! థాంక్స్'

'.........'

'రాధా.' మెల్లిగా అతని గుండెల మీద ఒరిగిపోతున్నది రాధ. అతనిలో ఆనందం అతీత శక్తిగా ఆవిర్భవిస్తోంది. మృదువుగా ఆమె జడలోకి చేతులు పోనిస్తూ 'లే రాధా'

రాధ తల అడ్డంగా తిప్పింది.

తలుపు ఎవరో బయట నుండి తడుతున్నారు. కమల ఆలోచన వచ్చి ఇద్దరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుబ్బారావు తలుపు తీశాడు. బయట మాట్లాడి వచ్చి చొక్కా వేసుకుంటూ, నేను అలా బయటికి వెళ్తున్నా, సుజాతను ఊరికి పంపాలిట. నువ్వు వెళ్ళి పడుకో'

'లేదు. మీరు వచ్చేదాకా ఉంటా'

'ఆలస్యం అవుతుందేమో. అయినా ఎందుకనవసరంగా నిద్ర పాడుచేసుకోవడం. పోయి హాయిగా పడుకో'

'అలా కాదు. నీ కోసం...' ఇంకేమీ వినిపించుకోకుండా సుబ్బారావు వెళ్ళిపోయాడు, ఒక్కసారి భావగర్భితంగా ఆమె ముఖంలోకి చూస్తూ.

అర్ధగంట తరువాత సుబ్బారావు పంపాడని ఎవరో మనిషి ఉత్తరం తెచ్చి ఇచ్చాడు. కాయితం విప్పింది.

రాధా!

లోకంలో అంతా చూసే సుబ్బారావు వేరు. నీకు కనిపించిన సుబ్బారావు వేరు. నాలో నిజంగా ఉన్నది మరో సుబ్బారావు. నేను ఎంత అమాయకుడ్ని, అల్పసంతోషిని అయినా బలీయంగా విశ్వసించే నమ్మకాలు, కొలబద్దలూ కొన్ని ఉన్నాయి. ఈ రోజు రాత్రి నిన్నూ నీ ఆవేశాన్నీ అర్థం చేసుకొన్నాను. పరీక్షకొద్దీ అపమార్గంలో అడుగు వెయ్యబోతున్న నన్ను దేముడే బయటనుండి లేపాడు. నీ ఆకర్షణను నీలోని ఉద్రేకాలను సానుభూతితో చూడగలనేగానీ ఆస్వాదించలేను. ఎందుకంటే నేనూ మానవుడ్ని, అందులోనూ మధ్యతరగతి బేల గుండెల తెలుగువాడ్ని. పదహారణాల సుబ్బారావును. అందుకే ఇప్పుడే సుజాతతో కలిసి రైల్లో మా ఊరు వెళ్తున్నా. కమలతో కలిసివస్తా. 'నీకోసం' అన్న నీ చివరి మాటలు బాగా గుచ్చుకొన్నాయి. కొద్ది కాలం ఆగు. నీకోసం పరితపించే దైవం రాబోతున్నాడు. ఆ దేముడికి ప్రసాదించ బోయే ప్రసాదాన్ని, ప్రయాణపు బడలిక కొద్దీ దారిలో చిల్లర దేముళ్ళకీ, చిట్టి చిట్టి రాళ్ళకి నైవేద్యంగా అర్పిస్తావా?

మళ్ళీ కలుస్దాం ఆనందంగా అందరం.

ఇట్లు

ఎప్పుడూ నువ్వు ఏడిపించే

సుబ్బారావు

ఉద్రేకం తగ్గిపోయిన రాధలో వివేకం కలతబెట్టింది మనస్సును. 'జోహార్ నీకు సుబ్బారావు' అంది మనసు. తలుపు దగ్గరికి వేసి అతని పటం ముందు క్షణంసేపు ఏకదేకంగా చూసింది.

అమాయకంగా నవ్వుతున్న ఆ కళ్ళు ఏవో చెప్తున్నాయి. అప్పుడు అనుకొంది ఆమె, తనక్కు సాధారణంగా కనిపించే సుబ్బారావు నిజంగా సాధారణుడు గాదని. పాపం, సుబ్బారావు...

మనస్ఫూర్తిగా నమస్కరించింది సుబ్బారావుకి. దూరంగా కోళ్ళు కూస్తున్నాయి. తూర్పు ఎరుపెక్కబోతున్నది. ●